కొలువుదీరిన గణపయ్య

టేకుమట్ల: గర్మిళ్లపల్లిలో పూజలు చేస్తున్న భక్తులు



రేగొండ: పూజలు చేస్తున్న మహిళలు



టేకుమట్ల: కృష్ణకాలనీలో..



కాటారం: ఆదర్శ హై స్కూల్‌లో..





టేకుమట్ల పద్మశాలి కాలనీలో..



రేగొండ: అన్నదానం చేస్తున్న స్నేహ యూత్ సభ్యులు



తాడిచర్ల వెంకటేశ్వర ఆలయంలో..



చింతలపల్లిలో..

జిల్లా వ్యాప్తంగా శనివారం ప్రజలు వినాయకచవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణపతి నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా పలు ఆలయాలు, కాల నీలు, గ్రామాల్లో కుల సంఘాలు, యువత, స్వచ్ఛం ద సంస్థలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో గణనాథులు పలు రూపాల్లో కొలువుదీ రారు. భజనలు, భక్తి పాటలతో కాలనీవాస్తులు భక్తిలో మునిగిపోయారు. ఇళ్లలో వినాయకుడి విగ్ర హాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సత్యనారాయణరావు–పద్మ దంపతులు వినాయకుడికి పూజలు చేశారు. ఆదివారం రెండో రోజు భక్తులు మండపాల వద్ద పూజలు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



భూపాలపల్లి రూరల్: పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు–పద్మ దంపతులు



చిట్యాలలో..



టేకుమట్ల: మండల కేంద్రంలోని బస్టాండ్ సర్కిల్‌లో..



కాటారం: మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న భక్తులు

క్లుప్తంగా

అందని ప్రసాదం

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళే శ్వరం దేవస్థానంలో శనివారం వినాయక నవ రాత్రి ఉత్సవాల ప్రారంభపూజకు వచ్చిన భక్తు లకు ప్రసాద పాయసం అందక నిరాశకు గుర య్యారు. గతంలో కేజీకిపైగా పాయసం చేసి భక్తులకు వితరణ చేసేవారు. కానీ ఈసారి అర కిలో పాయసం చేసి భక్తులకు అందకుండా మమా అనిపించారని భక్తులు నిరాశకు లోన య్యారు. దేవస్థానం అధికారులు గతంలోమా దిరిగానే భక్తులకు సరిపడా పాయసం(ప్ర సాదం) అందజేయాలని కోరతున్నారు.

నియామకం

కాళేశ్వరం: మహదేవపూర్ మండల ప్రెస్‌క్లబ్ నూతన అధ్యక్షుడిగా రామగుండం రాజేంద్రప్రసాద్‌ను ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షుడు రామారావు అధ్యక్షతన సభ్యులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మాట్లా డుతూ.. ప్రెస్‌క్లబ్ సభ్యుల హక్కుల కోసం పోరాటం చేసి సాధించుకుంటామన్నారు. ఈనెల 11న కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు వలీహైదర్, వెంకటేష్, నాగరాజు, నజీర్, సాం బయ్య, భాస్కర్‌రెడ్డి, రేగుల భాస్కర్, అనీల్, శ్రావణ్, మహేష్, దుర్గయ్య, దీన్, శశాంక్, సాకేత్, రాజిరెడ్డి, అన్వర్ పాల్గొన్నారు.

ఎన్నిక

మొగుళ్లపల్లి: సమాచార హక్కు చట్టం కొర్కి శాల గ్రామ కన్వీనర్‌గా కాశబోయిన రమేశ్‌ను నియమించినట్లు ఆ చట్టం మండల అధ్యక్షుడు కమలాపురం విజేందర్ ఆదివారం తెలిపారు. తన నియామకానికి సహకరించిన మండల శాఖ అధ్యక్షుడు కమలాపురం విజేందర్‌కు జిల్లా కమిటీకి రమేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

మద్యం పట్టివేత

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం ఎడపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి కృష్ణ ఇంట్లో అక్ర మంగా నిల్వ ఉంచిన బీర్లను పట్టుకున్నట్లు ఎస్సై పవన్‌కుమార్ ఆదివారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. తెలిసిన సమాచారం మేరకు ఎడపల్లిలోని కృష్ణ ఇంట్లో తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో నిల్వ ఉంచిన 16బీర్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

గుడుంబా స్వాధీనం



వాజేడు: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని తాళ్లగూడెం నుంచి అక్రమంగా తెస్తున్న గుడుంబాను పోలీసులు శనివారం రాత్రి పట్టుకుని ఇద్దరిపై కేసు నమోదు చేశారు. పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని కృష్ణాపురం వద్ద జాతీయ రహ దారిపై శనివారం సాయంత్రం వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఆ సమయంలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం వైపు నుంచి ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వానంపై వస్తున్నారు. వారిని ఆపి తనిఖీ చేయ గా కృష్ణాపురం గ్రామానికి చెందిన మడప విన య్ 160 లీటర్ల గుడుంబా, చెరుకూరుకు చెం దిన యాలం కోటేష్ 96 లీటర్ల గుడుంబాను ప్లాస్టిక్ కవర్లలో తీసుకు వస్తున్నారు. వీరిని అదుపులోకి తీసుకోవడంతో పాటు బైక్‌లను, సారాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

అప్రమత్తంగా ఉండాలి

వాజేడు: రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉన్న క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ కోరారు. భారీ వర్షాలు కురిస్తే వాలుగు, వంక లతో పాటు గోదావరి వరద పెరిగే అవకాశం ఉందన్నారు. వాగులు, వంకలు పొంగి ప్రమా దకరంగా ప్రవహిస్తాయని ఆ సమయంలో రైతులు, పశువుల కాపర్లు జాగ్రత్తగా ఉండా లని ఎవరు కూడా వాగులు, వంకలు దాటవద్ద న్నారు. చేపలు పట్టే వారు వరదల సమయం లో ఇంటి వద్దనే ఉండాలని సూచించారు. ఏదై నా అవసరమైతే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి



ఏటూరునాగారం: మండలంలోని కొండాయి జంపన్నవాగుపై హైలెవల్ బ్రిడ్జిని నిర్మిం చాలని బీజేపీ మోర్చా జిల్లా అధ్యక్షుడు వావిలాల జనార్దన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కొండాయి వద్ద కూలిపోయిన బ్రిడ్జిని బీజేపీ నాయకులు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ.. దొడ్ల–కొండాయి మధ్య ఉన్న బ్రిడ్జి నిర్మించి కొండాయి ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపించాలన్నారు. గత ప్రభుత్వం నిర్మాణం చేపట్టిన బ్రిడ్జిని నాణ్యత లోపించి వరదల తాకిడికి కూలిపోయింద న్నారు. కర్నే సంపత్, మండల ప్రధాన కార్యద ర్శి గద్దల హరిబాబు, పడిదెల శ్రీనివాస్ ఉన్నారు.

ఆటోలకు నంబరింగ్ తప్పనిసరి

టేకుమట్ల: మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రయా ణిస్తున్న ఆటోలకు నంబరింగ్ తప్పనిసరిగా ఉండా లని ఎస్సై గోగికారి ప్రసాద్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లకు ఆటో నంబరిం గ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని అన్ని ఆటో లకు ముందు, వెనకాల టేకుమట్ల కోడ్‌తో పాటు సీరియల్ నంబర్లను తప్పనిసరిగా వేయించు కోవాలన్నారు. ఆటో నంబరింగ్ వల్ల ప్రయాణికు లు ఆటోల్లో ప్రయాణించే క్రమంలో ఏదైనా ప్రమాదం జరిగినా, ఏవైనా వస్తువులు పోగ్గకున్నా సులభంగా గుర్తించేందుకు వీలుగా ఉంటుంద న్నారు. అంతే కాకుండా మండలంలో ఎన్ని ఆటో లు నిత్యం ప్రయాణిస్తున్నాయనే సంఖ్య అధికారి కంగా తెలుస్తుందని అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని వినాయక మండపానికి చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే మండప నిర్వాహకులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఆయన వెంట ఏఎస్సై అమరేందర్‌రెడ్డి, కానిస్టేబుల్ మహేందర్, సుమన్, నాగరాజు, టీఎస్ఎస్పీ కానిస్టేబుళ్లు ఉన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఎస్సై గోగికారి ప్రసాద్

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల అందజేత

కాటారం: మండలంలో పలు చోట్ల పోగొట్టుకున్న నాలుగు సెల్‌ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి ఆదివారం ఎస్సై మ్యాక అభినవ్ తిరిగి బాధితులకు అందజేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.. జిల్లెల శ్రీశైలం, చిట్యాల సమ్మయ్య, దుర్గం రఘు, కృష్ణ తమ సెల్‌ఫోన్లు పోగొట్టుకు న్నారు. ఈ మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేశారు. పోర్టల్ సహాయంతో సెల్‌ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అప్పగించారు.



సెల్‌ఫోన్లు అప్పగిస్తున్న ఎస్సై అభినవ్

ప్రమాదాల నివారణకు చర్యలు



బారికేడ్లను తీసుకొస్తున్న సీఐ రవీందర్, ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి



ఏర్పాటు చేసిన బారికేడ్లు

ఎస్ఎస్‌తాడ్వాయి: తాడ్వాయి–పస్రా లవ్వాల స్టేజీ సమీపంలోని జలగలంచ బ్రిడ్జి వద్ద రోడ్డు ప్రమా దాల నివారణకు ఆదివారం పోలీసులు చర్యలు చేప ట్టారు. బ్రిడ్జి వద్ద రోడ్డు కోతకు గురికావడంతో జాతీయ రహదారిపై నుంచి వచ్చి పోయే వాహ నాదారులకు ప్రమాదం పొంచి ఉందని గుర్తించిన పస్రా సీఐ రవీందర్, తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి లు సిబ్బందితో బారికేడ్లను ఏర్పాటు చేశారు. సీఐ రవీందర్, ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి స్వయంగా బారికేడ్లను తీసుకెళ్లి ఏర్పాటు చేయడంతో వాహనదారులు శభాష్ పోలీసు సేవలంటు అభినందిస్తున్నారు.

ఎన్‌హెచ్ అధికారుల నిర్లక్ష్యం

వర్షాల వరదలకు రోడ్లు ధ్వంసమైన చోట్ల ప్రమా దాల నివారణతోపాటు వాహనదారులకు సూచికం గా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాల్సిన ఎన్ హెచ్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని వాహన దారులు ఆరోపిస్తున్నారు. గాలివానకు పస్రా నుంచి తాడ్వాయి, తాడ్వాయి నుంచి ఏటూరునాగారం, తాడ్వాయి నుంచి మేడారం వరకు చెట్లు రోడ్డుపై నేలకూలిన ఎన్‌హెచ్, ఆర్అండ్‌బీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. వాహనదారుల నుంచి సమాచారం అందిన వెంటనే పోలీసులు క్షణాల్లో వాలిపోయి చెట్లను తొలగిస్తు న్నారు. రోడ్లపై నేలకూలిన చెట్లను ఎన్‌హెచ్, ఆర్ అండ్‌బీ అధికారులు తొలగించాల్సిన ఉండగా నిర్ల క్ష్యం చూపడంతో పోలీసులకు తిప్పలు తప్పడం లేదు. కాగా, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ హెచ్ అధికారులు చెట్లు రోడ్లపై నేలకూలిన పట్టిం చుకోవడం లేదని పోలీసులే తొలగిస్తున్నారని ఇటీ వలన రోడ్ల పరిశీలనకు వచ్చిన మంత్రి సీతక్క దృ ష్టికి తీసుకెళ్లారు. ఆయిన అధికారుల్లో మార్పు రాక పోవడం గమనార్హం.

అప్రమత్తత అవసరం

ఎస్ఎస్‌తాడ్వాయి: సీజనల్ వ్యాధుపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని తాడ్వాయి పీహెచ్‌సీ వైద్యాధికారి అడెపు చిరంజీవి అన్నారు. శనివారం మండలంలోని మేడారం ఇంగ్లీష్ మీడియం పాఠశా లలో తాడ్వాయి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు నిర్వహించారు. వైద్యాధికారి చిరం జీవి విద్యార్థినులను పరీక్షించారు. దగ్గు, జలుబు ఉన్న విద్యార్థినులు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యాధులు రాకుండా పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకుని, చేతులను శుభ్రంగా కడుక్కోవాలన్నారు. కాచి చల్లార్చిన నీటి తాగాలని సూచించారు.

పరామర్శ



పరామర్శిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

మల్హర్: మండలంలోని రుద్రారం గ్రామానికి చెం దిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్ చార్జ్ నాగరాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెం దాడు. దీంతో బాధిత కుటుంబాన్ని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదివారం పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య, కాంగ్రె స్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేగొండలో..



పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

రేగొండ: మండల కేంద్రంలో ఏడెల్లి సమ్మిరెడ్డి, ఏడె ల్లి నర్సింహారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెం దారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదివారం పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మం డల అధ్యక్షుడు అంకం రాజేందర్, పీఏసీఎస్ డైరె క్టర్ సామల పాపిరెడ్డి, నాయకులు బండి రమేశ్ తదితరలు పాల్గొన్నారు.


బియ్యం అందజేత



బియ్యం అందజేస్తున్న యూత్ నాయకులు

టేకుమట్ల: మండలంలోని దుబ్యాల గ్రామానికి చెం దిన సంగి మహేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులకు అం బేడ్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం పరామర్శించి 50కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంగి సదానందం, నైనస్, రత్నాకర్, లెనిన్, రవివర్మ, దయాకర్, కల్యాన్, సాగర్, భిక్షపతి, శ్రీధర్, పవన్‌కల్యాన్, నం దు, చరణ్, తదితరులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



గోవిందరావుపేట: మండల కేంద్రంలోని చల్వాయి గ్రామానికి చెందిన ఎండి పాషా గత సంవత్సరం రోడ్డు ప్రమాదానికి గురై ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందాడు. దీంతో బీఆర్ఎస్ పార్టీ నాయకుల చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.18 వేల విలువ గల చెక్కును మంజూరైంది. దీంతో ఆదివారం గ్రామానికి చెందిన నాయకులు బాధితుడి తల్లికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూరెడ్డి మధు, బొల్లం ప్రసాద్, చుక్క గట్టయ్య, రేండ్ల శ్రీను, బైకాని ఓదేలు, కొండ రమేష్, కొంపెల్లి కృష్ణారెడ్డి, గోదా కన కయ్య, బొడిగె రఘు, గజ్జెల రంజీత్, కుమ్మరి వెంకన్న పాల్గొన్నారు.

అందని పశువైద్యం



తాడిచర్ల పశువైద్య కేంద్రం

- ఆస్పత్రిలో డాక్టర్ల, సిబ్బంది కొరత
- నాటువైద్యులను ఆశ్రయిస్తున్న రైతులు

మల్హర్: పల్లెల్లో పశువులకు వైద్యం అందడం లేదు. పశువైద్యశాలలు ఎప్పుడూ మూసే ఉంటున్నాయి. ఒక వేళ తెరిచినా డాక్టర్, సిబ్బంది కొరతతో వైద్య సేవలు అందడంలేదు. మూగజీవాలకు వ్యాధులు సోకితే వైద్యం అందక మృత్యువాత పడుతున్నా యని ఆయా గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ పశువులను కాపాడుకునేందుకు శతవిధాల ప్రయత్నిస్తున్న రైతులకు పశువైద్యం అందించడం తలకుమించిన భారమవుతోంది. మండలంలో తాడిచర్లలో ప్రధాన ఆస్పత్రి, మల్లారం, వల్లెకుంట గ్రామాల్లో సబ్‌సెంటర్ పశువై ద్యశాలలున్నాయి. మూడు సెంటర్‌లల్లో డాక్టర్‌తో పాటు ఆరుగురు సిబ్బంది ఉండాల్సింది. ప్రస్తుతం ముగ్గురు కాంపౌడర్లు మాత్రమే విధులు నిర్వహిస్తు న్నారు. గతంలో పని చేసిన డాక్టర్ సాధారణ బదిలీల్లో భాగంగా ములుగు జిల్లాకు ట్రాన్స్‌ఫర్ అయ్యాడు. ప్రస్తుతం కీలక డాక్టర్ పోస్టును అధికా రులు భర్తీ చేయలేదు. పశువైద్యులు, సిబ్బంది లేక మూతపడటమో.. లేక అటెండర్లు వైద్యం అం దించి మూగజీవాల చావుబతుకులను రైతుల అదృ ష్టానికి వదిలేయడమో జరుగుతోంది. రైతుల సమస్యలపై దష్టిసారించి తమ పశువులకు సకాలం లో వైద్యం అందేలా ప్రజా ప్రతినిధులు, అధికారు లు తగు చర్యలు తీసుకోవాలని పశుపోషకులు కోరుతున్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

ఎస్ఎస్‌తాడ్వాయి: మండలంలోని నార్లాపూర్‌లో పిడుగు పడి మృతి చెందిన పుట్ట మహేశ్, కాల్వప ల్లిలో వాగు వరదలో మునిగి మృతి చెందిన జేరుపో తుల మల్లికార్జున్ ఇటీవల మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ఆధ్వర్యంలో నాయకు లు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఒక్కో కుటుంబానికి రూ.5వేల నగదు, 50కేజీల బియ్యం అందజేశారు. మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ లచ్చుపటేల్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పాక సాం బయ్య, తాడ్వాయి మాజీ సర్పంచ్ సునీల్‌దొర, మండల ఉపాధ్యక్షుడు ఇప్ప నాగేశ్వర్‌రావు, జిల్లా సీనియర్ నాయకులు తండాల శ్రీనివాస్, సంజీవ రెడ్డి, రామయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు భూషబోయిన రవి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల..

నార్లాపూర్ గ్రామంలో పిడుగు పడి మృతి చెందిన పుట్ట మహేష్ కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ నాయ కులు ఆదివారం పరామర్శించారు. నియోజకవర్గ నాయకుడు భూక్య జంపన్న, మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్యలు పార్టీ నాయకులతో కలిసి పరామర్శించి నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. నాయకులు సిద్దబోయిన వసంతరావు, కాయం ఎల్లయ్య, ఎనంటి శ్రావణ్, జీడి బాబు, అజ్మీరా రాహుల్‌నాయక్, జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జ్ నాజర్‌ఖాన్ పాల్గొన్నారు.



సాయం అందజేస్తున్న వర్తక సంఘం నాయకులు

వర్తక సంఘం నాయకుల..

పశువుకాపరి పుట్ట మహేష్ కుటుంబానికి ఆ గ్రామంలోని వర్తక సంఘం నాయకులు రూ. 15వే లు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్తకసంఘం నాయకులు సుబ్బారావు, ఎనగంటి లక్ష్మయ్య, భూక్య శ్రీనివాస్, బొమ్మగాని గణేష్, వ్యాపారులు పాల్గొన్నారు.